ANDHRA BHOOMI
SECUNDERABAD
ANDHRA PRADESH
Phones: Editorial — 74083
Office — 72244

ఉదయం ** Regd. A-300

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి చందారేట్లు

	నెలకు రూ.	రోజుకు రూ.	వారానికు రూ.
కలుపుకుని	30.60	30.00	[illegible]
అన్ కలుపకుండ	15.30	16.00	20.00
మారు పెంచు	7.65	8.50	10.50
ఒక పెంచు	2.55	—	—

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

డిస్ప్లేయిల్ 99 అంగుళాలకు కాలం అంగుళానికి	4.00
క్లాసిఫైడ్లు 100 అంగుళాలు 12 పైసలకు	3.00
కలపని టెండర్లు, రోజు నోటీసులు	6.00
కలపని అర్థపేజీ పత్రికాలు	4.00

అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్
ఆంధ్రభూమి,
సికింద్రాబాద్ (ఆం.ప్ర.)
వివరాలకు

సంపుటి 5 : సంచిక 77 * సికిందరాబాద్ 18-12-1964 శుక్రవారం * 6 పేజీలు : 7 పైసలు

సికిందరాబాద్ కేంద్రంగా ప్రత్యేక రైల్వే మండలం

అణ్వస్త్రాలవ్యాప్తి నిరోధానికి నాటో రాజ్యాల నిర్ణయం

పారిస్, డిసెంబర్ 17 కాయిటర్

అణ్వస్త్రాల వ్యాప్తిని అరికట్టాలని స్పష్టంగా సంకల్పించినట్టు ఉత్తర అట్లాంటిక్ రక్షణ కూటమికి చెందిన 15 దేశాల విదేశాంగమంత్రులు నేడు సంయుక్తంగా ప్రకటించారు.

మూడురోజుల తర్వాత అనంతరం జెనీవ నిరాయుధీకరణ ప్రకటనలో నిరాయుధీకరణ ఒప్పందాలను మరుగుపరుచుకోవలసిన కృషి కొనసాగించాలనే దృఢసంకల్పాన్ని వారు పునరుద్ఘాటించారు. అణ్వస్త్రాలవ్యాప్తిని అరికట్టడం ప్రశ్నతమని కూడా వారు ప్రకటించారు.

అణ్వస్త్రాలు, క్షిపణి రక్షణ ఆయుధాల విషయంలో ఈ రక్షణ కూటమి ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించారు.

అమెరికా సూచిస్తున్నట్టుగా అణ్వస్త్ర సహిత సముద్ర బలగం ఏర్పాటు విషయం సూచిస్తున్నట్టుగా నిష్పక్షపాత అణ్వస్త్రబలగం ప్రతిపాదనలను వారు పరిశీలించారు.

ఈ సమస్యలపై పరస్పరాభిప్రాయాలు సంపూర్ణంగా వివరించుకోవడం జరిగిందని ఈ సమాలోచనలు కొనసాగగలవని అధికారప్రకటన పేర్కొన్నది.

నాటోకూటమి సమష్టి అణ్వస్త్ర బలగం ప్రతిపాదనను ఫ్రాన్స్ దృఢంగా ప్రతిఘటించడంతో ఈ సమస్యమంత్రుల అర్థాలు సమావేశంలో చర్చకు వచ్చింది.

అత్యున్నతస్థాయిలో కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 17 (పి.టి.ఐ)

సదరన్, సెంట్రల్ రైల్వేలలోని కొన్ని భాగాలను వేరు పరచి కొత్త రైల్వే మండలాన్ని ఏర్పాటుచేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం గైకొన్నట్టు తెలుస్తున్నది.

ఈ నూతన రైల్వే మండలాన్ని సికిందరాబాద్‌లో కేంద్ర కార్యస్థానంగా ఏర్పాటు చేయడం సంభవమని కూడా తెలుస్తున్నది. భారత రైల్వేలలో ఇది తొమ్మిదవ మండలంగా అవతరిస్తుంది. ప్రస్తుతం ఉన్న సదరన్, సెంట్రల్ రైల్వే మండలాలు చాలా విస్తృతమైనవి కావడమువల్ల నిర్వహణా సౌకర్యందృష్ట్యా కొత్త మండలం ఏర్పాటు అవసరమని ప్రభుత్వం భావించినట్టు తెలుస్తున్నది.

అత్యున్నతాధికార స్థాయిలో దీనికి నిర్ణయం గైకొన్నారు.

"సదరన్ - సెంట్రల్" రైల్వే మండలం అనే పేరుతో అవతరించనున్న ఈ కొత్త మండలం విజయవాడ, షోలాపూర్, సికిందరాబాద్ డివిజన్లతో కూడి ఉంటుంది.

ఈ నూతన మండలం హద్దులు ప్రమేయం రూపొందించడం జరుగుతుంది.

ప్రస్తుతం రైల్వేమండలం కొత్త రైల్వేలాన్ని ప్రకటించిన ప్రాంతాలు ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్ ఎనిమిది సంవత్సరాలుగా ఆందోళన జరుపుతూ వచ్చారు.

బంగారం, నోట్లు తీసుకువెడుతూ పట్టుబడిన ట్రక్కు

కైలాస్ కుమారునిదా అని లోక్‌సభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 17 (పి.టి.ఐ)

బంగారం, కరెన్సీ నోట్లు తీసుకొని వెడుతుండగా లోంబాయి పోలీసులు పట్టుకున్న ట్రక్కుగురించి లోక్‌సభలో నేడు పక్షాలు అనేక ప్రశ్నలు గారు.

ఆ ట్రక్కు సురేంద్రసింగ్ కైలాస్ దేశాలని శ్రీ ప్రకాశ్‌వీర్ శాస్త్రి తరచు తెలుసుకోగోరారు.

పంజాబ్‌లోకి కాగా కరిహద్దు ప్రాంతంనుండి దొంగరాటు రవాణా జరుగుతున్నదని పంజాబ్ మాజీ గవర్నర్ శ్రీ ఎస్. పి. గాడ్గిల్, ఎం.పి. మాజీ కార్యదర్శి శ్రీ తీర్థ జ్ఞానాయక్ ప్రశ్నకు సమాధానమిస్తూ తెలియజేసినట్టు ఈ విషయాలు కూడా ప్రశ్నలు వర్ణించారు.

ఈ ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆర్థిక శాఖ ఉపమంత్రి శ్రీ ఆర్. పాహుజా ట్రక్కు సురేంద్ర సింగ్ కైలాస్ దిగాదని, దేవిచంద్ పా అనే వ్యక్తిదని అయనకు అది మహేంద్రసింగ్ అంటే సురేంద్రసింగ్ కావచ్చని సంశయిస్తున్నట్టు తెలిపారు.

అప్పుడు లోక్యంచేసుకొని మాట్లాడుతూ ఆర్థిక మంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారి ఈ వ్యవహారమంతటి పై పరిశీలనాలు పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారని అన్నారు.

బంగారం, కరెన్సీ నోట్లు తీసుకొని వెడుతూ పట్టుబడిన ట్రక్కు నంబరు (పిబిఎస్ టి 570) కల ఒక కారును అనే పణ కరమైన పరుకులు తీసుకు వెడుతుండగా యూపీ వద్ద పట్టుకొన్న మాట నిజమేనా అని శ్రీ ప్రకాశ్ వీర శాస్త్రి ప్రశ్నించారు.

సమాధానమిస్తూ శ్రీ పాహుజా పట్టుబడిన బంగారం కరెన్సీ నోట్లు 29 అక్షరాల 50 వేల రూపాయలు విలువ కలిగినవని చెప్పారు. దొంగసంబంధ ప్లేటుతో ట్రక్కు తిరుగుతున్నట్టు అయనచెప్పారు.

రేపు కార్మికుల పొదుపు పథకాన్ని వాల్తేరులో ఈ నెల 18 వ తేదీనాడు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం జరిపినప్పటి దృశ్యం.

గూఢచారి చర్యలకు పాల్పడిన పాక్ దౌత్యోద్యోగి బహిష్కరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 17 (పి.టి.ఐ) యుఎన్ఐ

పాకిస్తాన్ హైకమిషన్‌లో ద్వితీయ కార్యదర్శి గులాం మహమ్మద్‌ను 24 గంటలలోగా దేశంలో నుండి వెళ్ళిపోవలసినదిగా విదేశాంగమంత్రిత్వశాఖ ఆదేశించినది.

కొంతమంది భారతీయుల నుండి రహస్య సమాచారం సేకరించిన కారణంగా ఈ దౌత్యాధికారిని దేశంనుండి బహిష్కరించడం జరిగినది.

నిన్న పాకిస్తాన్ హైకమిషనర్‌ను విదేశాంగ కార్యాలయానికి పిలిపించి విదేశాంగ కార్యదర్శి శ్రీ వై. డి. గుండేవియా ఈ ఉత్తర్వును అందజేశారు.

ఆ అధికారి వేటి పాయంకాలం ఢిల్లీనుండి బయలుదేరి వెళ్ళిపోవ పాక్ హైకమిషన్ ప్రకటించినది.

రహస్య సమాచారం చేరవేసూ పట్టుబడిన వ్యక్తి ఈ దౌత్యాధికారి ఇంటికి 50 గజాల దూరంలో పట్టుబడ్డాడని, ఆ సమాచారాన్ని తాను ఈ అధికారికి అందజేసినట్టు ఆ వ్యక్తి అంగీకరించాడని విదేశాంగ కార్యాధికారులు పాక్ హైకమిషనర్‌కు తెలియజేశారు.

అయితే చేరవస్తుడు అధికారి ఇంటి సమీపంలో పట్టుబడ్డాడనూ ఆ అధికారికి వ్యక్తిగతంగా సాక్ష్యం కాజాలదని పాకిస్తాన్ హైకమిషనర్ వాదించారు. ఇకపోతే తనపై వేసిన ఆరోపణ నిరాధారమైనదనీ, తప్పు కార్యాలయం ఇదివరకే ఒక ప్రకటన చేసినదని కూడా ఆయన గుర్తు చేశారు. అంతేకాక 1963 లో ఇలాగే భట్టాచార్యజీ అనే ఒక అధికారినుండి రహస్య సమాచారం సేకరించాడనే కారణంపై పాకిస్తాన్ హైకమిషన్ కార్యాలయానికి చెందిన మరో అధికారిని బహిష్కరించినదని, ఆ తర్వాత తగు సాక్ష్యాధారం లేదని భట్టాచార్యపై కేసును మేజిస్ట్రేట్ కొట్టివేయడం జరిగినదని కూడా పాక్ హైకమిషనర్ పేర్కొన్నారు.

అయినప్పటికీ విదేశాంగ కార్యదర్శి ఆ అధికారి నిష్క్రమించవలసినదేనని స్పష్టం చేయడంతో నేటి పాయంకాలం ఆయన వెళ్ళిపోయాడు.

నేడే శ్రీ నందా ప్రకటన

ఈ సంఘటనపై హోంమంత్రి శ్రీ నందా రేపు పార్లమెంటులో ప్రకటన చేస్తారు

ఈ విషయంపై నేడు లోక్‌సభలో వేడి వాగ్వివాదాలు జరిగే అవకాశం ఉన్నదని అంచనా.

దంతివాడ - భద్రాచలం రైలుమార్గ నిర్మాణానికి 22 లక్షల ఖర్చుతో సర్వే

న్యూఢిల్లీ, డిసెంబర్ 17 (పి.టి.ఐ)

దంతివాడనుండి భద్రాచలం వరకు కొత్తరైలు నిర్మాణం గురించి సర్వేకుగాను లోక్‌సభ నేడు లాంఛనంగా కొంత మొత్తం మంజూరు చేసింది.

ఇంజనీరింగ్ సర్వేకు తర్వాత రైలు నిర్మాణానికి గాను పదిహేడు కోటాయలు అను కోయిలరే అనుబంధ పద్దును లోక్‌సభ ఆమోదించింది.

దంతివాడనుండి భద్రాచలంవరకు రైలుమార్గం పొడవు 161 మైళ్ళు ఉంటుంది. దీనికి సర్వే చేయడానికి గాను 22 లక్షల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా.

తర్వాత రైల్వే ఉపమంత్రి శ్రీ శ్యామనాథ్ సమాధానమిచ్చారు.

రైలుదిల్లాలో ఇనుపఖనిజం గనులు, కోతగూడెంలో బొగ్గుగనులు, ఇంద్రావతి గోదావరి నదులవ్వాలా విద్యుత్ శక్తి ఉత్పాదనకార్యాలు ఆ ప్రాంతంలో అనేక పరిశ్రమలు అభివృద్ధి కావడానికి దోహదం చేయగలదని అయితే ఇదివరకు తగిన రైలు రవాణా సౌకర్యాలు కల్పించవలసి ఉంటుందని శ్రీ శ్యామనాథ్ అన్నారు

కొత్త రైలైన నిర్మాణానికిగాను పద్దులుచేసిన ప్రతిపాదనలను రైల్వే మంత్రిత్వ శాఖ పరిశీలించగలదని, అయితే దర్యాప్తు అనుగా ఉండటం వల్ల వర్షాకాలంలోగా జరగడం కష్టమని ఉపమంత్రి వివరించారు.

మార్చి 22 వ తేదీన సింహళంలో జనరల్ ఎన్నికలు

పార్లమెంటును రద్దుచేస్తూ గవర్నర్ జనరల్ ప్రకటన

కొలంబో డిసెంబర్ 17 (పి.టి.ఐ)

నేటినుండి సింహళ పార్లమెంటును రద్దుచేస్తూ గవర్నర్ జనరల్ విలియమ్ గోపల్లవ గత అర్ధరాత్రి ఒక ప్రకటన చేశారు.

వచ్చే మార్చి 22వ తేదీన జనరల్ ఎన్నికలను నిర్వహించాలని తేదీ నిర్ణయించారు వచ్చేనెల 11 వ తేదీలా పార్టీ నేతలను సమర్పించాలని కొత్త పార్లమెంటు తొలి సమావేశం ఫిబ్రవరి 9 వ తేదీన జరుగుతుంది.

శ్రీమతి సిరిమావో భండారనాయకే ప్రభుత్వం ఈనెల 8 వ తేదీన తిరిగి పోవడంతో కొత్తగా ఎన్నికలు అనివార్యమైనట్టు ప్రకటించింది.

కాంబోడియా, అమెరికా చర్చల వైఫల్యం

న్యూఢిల్లీ, డిసెంబర్ 17 (పి.టి.ఐ)

అమెరికా కాంబోడియాల మధ్య విభేదాలు పరిష్కరించుకోవానికి ఇక్కడ జరిగిన చర్చలు ఎటువంటి అంగీకారం కుదరకుండానే నేడు ముగిసినట్టు.

ఈ రోజు సాయంకాలం విడుదల చేసిన ఒక ప్రకటనలో కాంబోడియా ప్రతినిధివర్గం అమెరికాతో జరిగిన చర్చలు "ఫలప్రదమైనవి" అని తెలిపింది. తమ ప్రతినిధివర్గం తమ ప్రభుత్వానికి నివేదిక సమర్పించడానికి కామింగ్‌టన్ వెడుతున్నదని మాత్రం తెలిపినది.

న్యూఢిల్లీ చర్చలు ప్రారంభం కావడానికి కొద్దిరోజుల ముందుగానే అధికారంగా తెలియజేసిన అంశాలపై తమ ప్రభుత్వంలో సంప్రదించడానికి కామింగ్‌టన్ వెళ్ళడం అవసరమని అమెరికా ప్రతినిధివర్గం నిర్ణయించినదంటే ఆశ్చర్యపడకతప్పదని కాంబోడియా ప్రతినిధివర్గం ప్రకటించినది.

సింహళ-భారత అధికారుల చర్చలపై నేడే ప్రకటన

కొలంబో, డిసెంబర్ 17 (పి.టి.ఐ)

భారత-సింహళ ఒప్పందం అమలు పద్ధతి, విధానాలపై ఉభయదేశాల అధికారుల మధ్య ఇక్కడ జరుగుతున్న చర్చలు రేపటితో ముగియగలవని భావిస్తున్నారు.

ఉభయ ప్రతినిధివర్గాలు "సంతృప్తకరమైన" చర్చలను నేడు ఉదయంకూడా కొనసాగించారు. మధ్యాహ్నం పూట భారత ప్రతినిధులు సింహళం ప్రాచీన రాజధాని అనురాధ పురానికి వెళ్ళారు

ఇంత వరకు జరిపిన చర్చలు ఒప్పందం ప్రకారం తరలించవలసిన భారతీయులను ఎంపిక తేసే పద్ధతిగురించి సాగినవి. ఈ అంశంపై కుదిరిన అంగీకారం విషయాలగురించి అధికారికంగా ఏమీ తెలియనప్పటికీ కొలంబోలో స్వయంగా పోరుకున్నవారికే తరలిస్తారని మాత్రం తెలుస్తున్నది.

ఇది ఇలాఉండగా ఈ ఒప్పందం అమలువల్ల తేయాకు తోటలలో పని దెబ్బతినకుండా ప్రభుత్వం సకల చర్యలు గైకొనగలదని ప్రధాని సిరిమావో బండారనాయకే పిలోన్ ఎస్టేట్ ఎంప్లాయర్స్ ఫెడరేషన్‌కు హామీ ఇచ్చారు.

అలా స్వచ్ఛందంగా ఇండియాకు తిరిగి వెళ్ళేవారి సంఖ్య రెండు నుండి మూడు అక్షరాలవరకు ఉంటుందని అంచనా.

బక్షీ జమ్మూ చేరిక

జమ్ము, డిసెంబర్ 17 (పి.టి.ఐ)

బక్షీ గులామ్ మహమ్మద్ నిన్న పాయంత్రం ఉద్ధంపూర్ నుండి జమ్మూకు తిరిగి అయన వచ్చారు సంతృప్తికరంగా కోలుకుంటున్నారని డాక్టర్లు చెప్పారు.

అహమదాబాద్‌లో ధాన్యాల అక్రమ నిల్వల పట్టివేత

అహమదాబాద్, డిసెంబర్ 17 (పి.టి.ఐ)

అహమదాబాద్‌లో ఆహార ధాన్యాల నిల్వలు, గిడ్డంగులపై గత రెండు రోజులుగా జరుపుతున్న దాడులు, పోలీసులు కొనసాగించి పోలీసులు నేడు 6,500 టన్నుల ఆహార ధాన్యాలను స్వాధీనపరచుకున్నారు.

ప్రధానితో అస్సాం గవర్నర్ చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 17 (పి.టి.ఐ)

అస్సాం, మేఘాలయ గవర్నర్ శ్రీ విష్ణుసహాయ్ నేడు ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రిని కలుసుకున్నారు.

కాగా అజ్ఞాతోద్యమ కాయకుంతో చర్చలు ప్రగతిని గురించి అయన వివరించారు.

భారతదేశం యుద్ధసన్నాహాలు చేస్తున్నదనడం అభూతకల్పన

అల్బేనియా ప్రసంగాన్ని ఖండిస్తూ జనరల్ అసెంబ్లీలో సర్దార్ స్వరణ్ సింగ్ వివరణ

ఐక్యరాజ్యసమితి న్యూయార్క్, డిసెంబర్ 17 (పి.టి.ఐ.)

"శాంతియుత విధానాలను చైనా అనుసరిస్తున్నదని ప్రకటిస్తూ ఇండియాపై ఆరోపణలుచేసిన అల్బేనియా ప్రతినిధి ప్రసంగాంశాలను భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నిన్న ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో ఖండించారు.

యిరుదేశాల మధ్య యథాతథస్థితి అడ్డం వుండడంవల్ల భౌగోళికంగా చైనాకు దగ్గరగాఉండి, సైద్ధాంతికరంగంలో అనేకంతో కలసిపోవడంవల్ల పెకింగ్ నిజంగానే శాంతియుత విధానాలు అనుసరిస్తున్నదని అల్బేనియా విశ్వసించవచ్చునని, ఆ దేశం ఏ విధానాలను అనుసరిస్తున్నదో అనుభవపూర్వకంగా గమనించిన ఇండియా మాత్రం అల్బేనియా వాదనను అంగీకరించజాలదని సర్దార్ స్వరణ్ సింగ్ అన్నారు.

జనరల్ అసెంబ్లీ సాధారణచర్చలో ప్రసంగిస్తూ అల్బేనియా విదేశాంగ మంత్రి టెపోర్ స్టిలా అంతకుపూర్వం చేసిన ఆరోపణలకు సమాధానమిస్తూ భారత విదేశాంగ మంత్రి పైవిధంగా అన్నారు.

"ముందుగానే అనుకుని భారీ ఎత్తున దురాక్రమణ జరిపినది ఇండియాయే తప్ప చైనాకాదని పిల్లాడు ఆరోపించారు చైనా భూభాగాన్ని ఇండియా ఆక్రమిస్తున్నదని, చైనాతో యుద్ధానికి ఇండియా భారీఎత్తున సన్నాహాలు చేసుకుంటున్నదని. చర్చ ద్వారా పరిహరించవలసిన సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలనే ప్రతిపాదనను ఇండియాయే తిరస్కరించడంలేదనే పెకింగ్ ఆరోపణలను అల్బేనియా విదేశాంగ మంత్రి పల్లెపేశారు.

ఇండియాపై దాడిచేసి భారత భూభాగాన్ని చైనా కబళించిన విషయమూ, ఇంకా దురాక్రమణను కొనసాగిస్తూనే ఉన్నవిషయమూ, కొలంబో రాజ్యాంగ ప్రతిపాదనలను తిరస్కరించిన విషయమూ సర్వ విదితమేనని శ్రీ స్వరణ్ సింగ్ సమాధానమిచ్చారు. చైనా దాడినను అల్బేనియావల్ల తెలియవచ్చు. అయినప్పటికీ అనేక విషయమేమిటో ప్రపంచానికి తెలుసు అనాక్రమణ విషయాలను పరిశీలించి ఎవరిది తప్పో ఆ రాజ్యాలు నిర్ణయించుకోగలవు అల్బేనియాతో వాదనకు తగ

(మిగతా 6వ పేజీలో)



పనామా
ఇవి చివరి పీల్చువరకూ మంచివి
ప్రత్యేకతతో చేయువారు:
గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి - 56
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ
Greens' Adverts.

పంచాంగం

శుక్రవారం, డిసెంబర్ 18

స్వస్తిశ్రీ శాంధ్రమాన శ్రీధేశాము సంవత్సర మార్గశిర శుక్ల చతుర్దశి ఉదయం 11-5 నిం॥ వరకు తదుపరి పూర్ణిమ రోహిణి మధ్యాహ్నం గం॥ 3-32 నిం॥ వరకు తర్వాత మృగశిర వర్జ్యం శా॥ గం॥ 5-14 నిం॥ నుండి గం॥ 9-44 నిం॥ వరకు.

ఉదయము వివాహ సంబంధ విషయములకూ, వ్యాపారము నందు మార్పులకూ, సంగీత, నాట్య చలనచిత్రరంగ సంబంధ విషయములకూ అనుకూలము.

మధ్యాహ్న సాయం సమయములు క్రొత్త ప్రయత్నములకూ మంచివి కాదు. బహిరంగ సభలూ సమావేశములు, ప్రభుత్వాధికారులతో సంప్రదింపులూ పెట్టుకొనుటయే మంచిది.

వ్యాపారరంగం:- వెండిబంగారములు దర హెచ్చును. ప్రతి. ఆదివారం, దర తగ్గును. నూనెలు, నూనెగింజలు స్టాకులు, పేర్లు యథాతథముగా నుండును.

ఆంధ్రభూమి

శుక్రవారం, 18 డిసెంబర్, 64

సర్వతోముఖమైన అవకాశ వాదం

ప్రజలకు కాంగ్రెస్ పరిపాలనపై తిరుగులేని విశ్వాసం ఉన్నమాట నిజం. విశ్వాసానికి ఎన్నికలకన్న గీటురాయి ఏముంది? జనరల్ ఎన్నికలు, ఉపఎన్నికలు ఏవి జరిగినా విజయం కాంగ్రెస్ పార్టీదే. బిహారులోని సాహార్సా ఉపఎన్నికలో లోక్‌సభకు కాంగ్రెస్ అభ్యర్థి విజయం పొందిందా డు. అంచేత ప్రజానీకం తాము ఎన్ని బాధలు, యాతనలు పడినా సరే, పరిపాలన ఎంత అసమర్థంగా ఉన్నా సరే, కాంగ్రెస్ పార్టీయే కలకాలం అధికారంలో ఉండాలని కోరుకుంటున్నప్పుడు ప్రతిపక్షాల విమర్శలు గాని, మేధావి వర్గాల విమర్శలు గాని నిరర్థకమవుతాయి. అన్నీ శుద్ధ కంఠశోష.

అంతర్లీనంగా పొడగడుతున్న యింకొక విశేషాన్ని కూడా రాజకీయ పరిశీలకులు గుర్తించాలి. ప్రజాసామాన్యం వంగతి అటుంచుదాము: నేటి సమాజంలోని ప్రతి వర్గానికీ అధికార పార్టీ విధానాలపైన తీవ్రమైన అభియోగాలున్నాయి. సమ్మెలభారం ఎక్కువైందని సంపన్న వర్గాల విన్నపాలు: లెక్కలేనన్ని కంట్రోళ్లు నల్లవర్తకవాణిజ్యాలు నానాటికీ కష్టసాధ్యం అవుతున్నాయని ఆ వర్గాల వారు అంటారు. వ్యవసాయాల వారూ, జీతంరాళ్లతో బతికే వారూ అధిక ధరలవల్ల కుంగిపోతున్నారు. వర్తకుల అక్రమ లాభ తృష్ణను ప్రభుత్వం అరికట్టలేకపోతున్నదనిగట్టిగా విమర్శిస్తున్నారు. దేశంలో తిండి కరువు ఏర్పడింది. విద్యార్థులలో అసంతృప్తి; పెరుగుతున్న నిరుద్యోగం, అవినీతి, లంచగొండితనం— యివన్నీ అందరూ అనుదినం అనుభవిస్తున్న వేప్రభుత్వాన్ని ప్రభుత్వ విధానాలను అడిపోసుకునే వారే.

కాంగ్రెస్ పాలకవర్గం సోషలిజాన్ని తెచ్చిపెడుతున్నదని సంపన్న వర్గాల ఆగ్రహం: ఆ సోషలిజమ్ కేవలం ఉపన్యాసాలలో వేగాని ఆచరణలో ఎక్కడా లేదని సామాన్యులగోడు. ఎవరికీ సంతృప్తిలేదు: అందరికీ ఫిర్యాదులున్నాయి. ఐనప్పటికీ, సమయం వచ్చేసరికి అన్ని విభిన్న వర్గాలూ బేషరతుగా కాంగ్రెస్‌ను సమర్థించి గెలిపిస్తాయి ఎన్ని బాధలు పడినా సరే అందరూ కాంగ్రెస్‌నే నమ్ముకుంటారు.

పైకి ఎంత ఘాటుగా విమర్శించినట్లు కనబడినా, లోలోపల అందరూ కాంగ్రెస్ సేవనర్థిస్తారు. అంటెందుకు. ప్రతిపక్షాల నాయకులు కూడా లోలోపల కాంగ్రెస్ అనుగ్రహం కోసమే పాకులాడతారు. ఒక పక్షానికీ మరొక పక్షానికీ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. పరస్పరం కక్షలు తీర్చుకోవడానికి అవసరమైతే కాంగ్రెస్‌తో కలుస్తారు గాని ఒకరితో ఒకరు మాత్రం పనే మి రా పనా కరించరు. లాభసాటియైనయుమువూర్తం వచ్చినప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరిపదవులు సంపాదించడమే చాలా ప్రతిపక్షనాయకుల ఏకైక లక్ష్యం. అవకాశవాదాన్ని కాంగ్రెస్ పార్టీ గుత్తకు తీసుకుందనుకోవడం పొరపాటు. అధికారవికేంద్రీకరణజరిగినాజరగకపోయినా, అవకాశవాద వికేంద్రీకరణ మాత్రం విజయవంతంగా జరిగింది.

ఇలాంటి అయోమయ వాతావరణంలో ప్రజాసామాన్యం ఒక్క కాంగ్రెస్‌నే నమ్ముకుని పదేపదే వోటు చేయడంలో ఆశ్చర్యమేముంది? వాళ్లకు గత్యంతరం లేదు. బలవత్తర వర్గాల స్వప్రయోజనాలన్నీ కాంగ్రెస్ పరిపాలనలోహాయిగాతీరుతున్నాయి. మార్పు అంటేభయం కనుక కలకాలంలా అయోమయమే కొనసాగాలనివాళ్లఆకాంక్ష. ప్రతిపక్షాలకు కూడా పెద్ద పట్టింపు లేదు. మామూలు పెట్టుబడిదారీవ్యాపారస్థులకు ఎందులోనూ తీసిపోని "కమ్యూనిస్టువ్యాపారస్థులు" కొందరుహాయిగాఅధికలాభాలార్జించుకుంటున్నారు. కాంగ్రెస్ పరిపాలనతో వాళ్లకు చేటేఎందుకుంటుంది?

ఇదొక విచిత్రమైన రాజకీయ పరిస్థితి బహుశా ప్రపంచంలో యింక ఏదేశంలోనూలేదు; ఉండబోదు. కొమ్ములు తిరిగిన రాజకీయ పండితులకు సైతం అంతు చిక్కని మనస్తత్వం యిది. ఇక్కడ ప్రజాస్వామ్యంలేదా అంటే- ఉంది; ప్రతిపక్షాలు స్థాపించి ప్రజలలో ప్రచారం చేయవచ్చు ప్రభుత్వాన్ని విమర్శించవచ్చు గట్టిగావిమర్శించిన వారికి మాత్రం పైకి కనిపించని దెబ్బలు తెలియకుండా తగులుతాయి అంచేత లోలోపల అందరికీ భయం. తమకెందుకులే అని ఊరుకుంటారు. ప్రభుత్వయంత్రాంగంతో నిమిత్తం లేకుండా జీవించ గల్గడం ఏ వ్యక్తికైనా అసాధ్యమైపోయింది ఉపరకాల పెట్టుకుని జీవించుదామన్నా సవాలక్ష పెర్మిట్లు కావాలి. అంచేత ఆశ్రయింపు లేనిదే ఎవరికీ దినం వెళ్లదు. ఆశ్రయింపులో శాస్త్రనైపుణ్యం సంపాదిస్తే కొంచెం లాభం ఉండవచ్చు; అధికలాభం లేకపోయినా నష్టం ఉండదు. ఎదిరిస్తే మాత్రం మొట్టికాయలు తప్పవు. కోటీశ్వరుడి నుండి సామాన్యుడి వరకూ అదే మాత్రం. ఆఖరికి చక్కెర దుకాణదారుడితో పేచీ పెట్టుకుని అతడు చేస్తున్న అన్యాయాన్ని ఎదిరించడం కూడా అసాధ్యం. ప్రభుత్వాధికారితో ఫిర్యాదు చేయడం మొదటికే నష్టదాయకం. దొరికే అరాస్తి చక్కెర కూడా దొరకదు!

త్యాగం నిరర్థకం; ఎవరి అంతరాత్మ మారదిలించలేము. తిరుగుబాటు హానికరం: నిర్దాక్షిణ్యంగా అణచివేస్తారు. బహిరంగంగా విమర్శించి లోపాలను పేర్కొనడం అంతకన్న నష్టదాయకం. ప్రభుత్వపు అవకతవక విధానాల వల్ల జాతీయ జీవనం ఎంత దుర్భరంగా ఉన్నా శిరసావహించి కాలక్షేపం చేయడమొకటే శరణ్యమని అన్ని వర్గాల వారూ గ్రహించి ఎక్కడికక్కడే సర్దుకుని జీవించడానికి అలవాటుపడుతున్నారు. ఎన్నికలనే పరికి యథాధిగా కాంగ్రెస్‌కు వోటు చేస్తూంటారు. ప్రతిపక్షాలకు వోటు చేసినందువల్ల ఒరిగేదేముంది?

దేశంలోని జనసామాన్యాన్ని, అన్ని వర్గాలనూ ఆ విధమైన మానసిక నిర్వీర్యతకు తీసుకువచ్చి సంపూర్ణ విజయాన్ని సాధించిన ఘనత నిస్సందేహంగా కాంగ్రెస్ పార్టీది. తక్కిన విషయాలన్నింటిలోనూ విఫలమైనా యీ ఒక్క విషయంలో మాత్రం కాంగ్రెస్ ప్రజ్ఞను శ్లాఘించక తప్పదు చైనా సమస్య. కాశ్మీర్ సమస్య. మొదలైన సవాలక్ష సమస్యలుండవచ్చు. దేశీయంగా పరిస్థితులు రోజురోజుకూ దిగజారి పోతూండవచ్చు. బహుపరా కాంగ్రెస్ పాశ్చాత్యం దేశంలో యీషణ్మాత్రమూ పన్నె తగ్గదు కాంగ్రెస్ మహాసభలకు ఎన్ని లక్షలరూపాయిలు కావలసివచ్చినా ప్రజలు సంతోషంగా యిస్తారు. రాబోయే దుర్గాపూర్ కాంగ్రెస్ మహాసభలలో నాయకులు గుడిసెలలో నివసిస్తారట. ఎన్ని లక్షలు ఖర్చు పెడితేనేం గాక గుడిసెలలో నివసిస్తారు కనుక వారి సుఖాడంబరతను మనం శాఘించి తీరాలి భారత జాతి హృదయమర్మం ఎంతటి రాజకీయ కోవిదులకైనా సరే అంతు చిక్కదు. అదొక ప్రహేళిక.

ఆహారసమస్యపై ప్రధానితో కాంగ్రెస్ అధ్యక్షుని చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 17 (పి.టి.ఐ)

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నిన్న ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రిని కలుసుకుని ఆహారసమస్య, పార్టీ వ్యవహారాలను గురించి చర్చలు జరిపారు.

ఢిల్లీలో ఈదర నుండి తలదాచుకోవటానికి శయనమందిరాలు

కేంద్ర మంత్రి ఖన్నా హామీ

న్యూఢిల్లీ, డిసెం॥ 16 (పి.టి.ఐ)

ఢిల్లీలో వచ్చిన ఈదరలో తలదాచుకోవటానికి దొరుకోక చాలా మంది మరణించారన్న వార్తపట్ల వేదులోక్‌సభలో పలువురు కాంగ్రెస్ సభ్యులు ప్రతిపక్ష సభ్యులు విచారం ప్రకటించారు పుట పాత్‌లపై నివసించే ప్రజలకురాత్రి వేళల్లో ఆశ్రయం కల్పించటానికి శయనమందిరాలు నిర్మించాలని సభ్యులుప్రభుత్వాన్ని కోరారు. ఈమందిరాల్లో తలదాచుకొనే ప్రజల పట్ల అడ్డె వసూలు చేయరాదనిన్న ఈప్రజలకు ఫ్లాంకెంట్లు సరఫరా చేయాలని కూడా కోరారు.

సభ్యుల విజ్ఞప్తికి సమాధానమిస్తూ ఢిల్లీ నగరంలో అవసరానికి సరిపోయే సంఖ్యలో శయనమందిరాలు నిర్మించబడినాయనీ, మరికొన్ని మందిరాలు అవసరమైతే మునిసిపల్ కార్పొరేషన్, భారత సేవక్ సమాజంవి నిర్మింపజేయటానికి ప్రయత్నిస్తామని కేంద్ర గృహవసతి శాఖమంత్రి శ్రీ మెహర్ చంద్ ఖన్నా సభ్యులకు హామీ ఇచ్చారు.

భీమా వ్యాపారం గత సంవత్సరం కంటే తగ్గుదల

న్యూఢిల్లీ, డిసెంబర్ 17 పి.టి.ఐ

జీవితభీమా సంస్థ ఈ సంవత్సరం చేసిన వ్యాపారం గత సంవత్సరం వ్యాపారంకంటే 5 కోట్లు తక్కువని అని కేంద్రఆర్థిక మంత్రి శ్రీ టి.టి.కృష్ణమాచారి నిన్న లోక్‌సభలో ప్రకటించారు.

కుటుంబ నియంత్రణ కార్యక్రమ ప్రగతి

భారతదేశంలో జనాభా త్వరితగతిన పెరుగుతోంది. భారతజనాభా 1901లో 23 కోట్ల 60 లక్షలు మాత్రమే వుంటే 1961లో అది 43 కోట్ల 90 లక్షలకు పెచ్చుకుంది. జనసంఖ్య యింత వేగంగా పెరుగడానికి ప్రధాన కారణం వివిధ ప్రజారోగ్య రక్షణ కార్యక్రమాలూ సంక్షేమ కార్యక్రమాలూ అనుకు జరగడమే. దేశంలో మరణాల రేటు 1911-21 సంవత్సరాల మధ్య వెయ్యికి 48.9 వంతుల నుంచి 1956-61 సంవత్సరాల మధ్య వెయ్యికి 21.6 వంతులకు తగ్గింది 1931వ సంవత్సరానంతరం కూడా మరణాల రేటు దేశంలో దగినంతగా తగ్గిందని అంచనా. అయితే జనాభా రేటులో మాత్రం గణనీయమైన మార్పేమీలేదు దేశంలో జననాల రేటు 1911-21 సంవత్సరాల మధ్య వెయ్యికి 49.2 వంతుల నుంచి 1956-61 సంవత్సరాల మధ్య వెయ్యికి 40.7 వంతులకు తగ్గింది.

దేశ జనాభా యింత త్వరితగతిన పెరుగుతూవుంటే, ప్రజల జీవన ప్రమాణాలస్థాయిని పెంపొందించే కృషి ఆశించిన ఫలితాలనివ్వలేదు. దేశంలో పరికి, తిండికీగాక, యితర నిత్యావసరవస్తువులన్నిటికి కూడా కొరత ఏర్పడుతోంది.

జనాభా పెరుగుదల సమస్య ప్రాముఖ్యాన్ని ప్రణాళికా సంఘం ఆదిలోనే గుర్తించి, దాని పరిష్కారానికి ప్రయత్నాలు ప్రారంభించింది. జనాభా పెరుగుదల సమస్య పరిష్కారానికి కుటుంబ నియంత్రణ కార్యక్రమమొక్కటే శరణ్యమనీ అందువల్ల దీనికి జాతీయ ప్రణాళికలో కూడా తగిన ప్రాధాన్యం ఇవ్వాలనీ ప్రణాళికా సంఘం నిర్ణయించింది.

ప్రథమ పంచవర్ష ప్రణాళికాకాలంలో భారత ప్రభుత్వం కుటుంబ నియంత్రణ కార్యక్రమాల నిర్వహణకయా. 15.5 లక్షలు ఖర్చుపెట్టింది. నగర ప్రాంతాలలోనూ, గ్రామీణ ప్రాంతాలలోనూ 147 కుటుంబ నియంత్రణ చికిత్సా శాలలు వెలకొల్పారు. కుటుంబ నియంత్రణ రంగంలో శిక్షణ నిచ్చే నిమిత్తం ప్రత్యేక శిక్షణ తరగతులను ఏర్పాటు చేశారు. చలనచిత్రాలూ పోస్టర్లనూ, కరపత్రాలద్వారాకుటుంబ నియంత్రణ ప్రయోజనం గురించి ప్రచారం పొగిశారు. ఇందుకు సంబంధించి వైద్య పరిశోధనలూ, జీవ శాస్త్ర పరిశోధనలూ, జనాభా శాస్త్ర పరిశోధనలూ కూడా నిర్వహించబడ్డాయి. ద్వితీయ ప్రణాళికాకాలంలో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృత పరిచారు. కుటుంబ నియంత్రణ కేంద్రాలనూ అధిక సంఖ్యలో ఏర్పాటు చేశారు. కుటుంబ నియంత్రణరంగంలో పనిచేసే కార్యకర్తలకు శిక్షణ కేంద్రాలేర్పాటు చేశారు. ఇంగ్లీషులో వేగాక, ప్రాంతీయ భాషలలో కూడా పోస్టర్లనూ కరపత్రాలనూ ప్రచురించి, చలన చిత్రాలను నిర్మించి, సామాన్య ప్రజలలో యీ కార్యక్రమంపట్ల అనుకూల భావాన్ని పెంపొందింపచేశారు.

కుటుంబనియంత్రణ, గౌరవ విద్యా నాయకులను, పశ్చాత్పదార్థాలు పశ్చాత్పదార్థ నాయకులకు పనియపడడానికిగాను నియమించారు. జీవోత్పత్తి, సమాచార సేకరణ, అమలుకు సంబంధించిన పరిశోధనలకు సంబంధించిన ప్రత్యేక పరిశోధన కార్యక్రమాలు ప్రారంభించారు.

ఢిల్లీలో 1963 ఏప్రిల్‌లో జరిగిన కేంద్ర కుటుంబ నియంత్రణ వ్యవహారాల సంఘం సమావేశంలో ఈ కార్యక్రమాన్ని సమీక్షించి విమర్శించడం జరిగింది. ఈ కార్యక్రమ నిర్వహణ విధానాలు పునర్వ్యవస్థీకరించబడ్డాయి ప్రథమ, ద్వితీయ, తృతీయ పంచవర్ష ప్రణాళిక కాలాలతో ప్రారంభించిన పథకాల పరిణామ విస్తరణే యీ కార్యక్రమం అమలు పద్ధతి పూర్తిగా మార్చివేశారు. సంఘ నిర్ణయాలు యీవిధంగా అత్యధిక ప్రాధాన్యం ఇచ్చారు.

జనాభా సంఖ్యను సాధ్యమైనంత త్వరలో నూటికి 50 వంతులు తగ్గించేందుకు కుటుంబ నియంత్రణ విధానాన్ని పటిష్టంగా అమలుజరపడమే దీనిలక్ష్యం ఈ లక్ష్యాన్ని సాధిస్తే దేశ ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలు మూలుగుణ్యేక వేగంతో సాగిపోగలవు. దీనిని సాధించలేకపోతే, సాంఘిక సంక్షేమ లక్ష్యం దెబ్బతినవచ్చు. విదేశాలలో నూటికి 90 మందికి ఈ సౌకర్యాలు కల్పించడం జరుగుతుంది

దంపతులు కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని అమలుపరచడానికి ఈ సూత్రాన్ని ఆమోదించడం, కుటుంబ నియంత్రణను గురించి సమాచారం తెలుసుకోవడం, పరికరాలు లభ్యంకావడం అవసరం.

ఒక వ్యక్తి సంఘంలో ఏ వర్గానికి చెందినవున్నారో ఆ వర్గంవారు కుటుంబ నియంత్రణ విధానాన్ని ఆమోదించడం జరగాలి. అది లేకపోతే దీనిని అమలు పరచడానికి ఏ దంపతులైనా వెనకాడతారు. పరిమిత కుటుంబాల అవసరతను దంపతులు గుర్తించాలి అవ్వడే కుటుంబానికి ఆరోగ్యం, ఆర్థిక స్వేచ్ఛత లేకపోతాయి, గర్భనిరోధక విధానాలు వారికి తుణ్ణగా తెలియాలి, ఈ రెండూ సమకూడాలి. ఈ కార్యక్రమం జయప్రదం కావాలంటే గర్భనిరోధక సాధనాలు లభ్యంకావాలి ప్రతి మండలంలోనూ, జిల్లాలోనూ, గ్రామంలోనూ, వైద్యులు దీనిని ఏర్పాటుచేసే వాటిద్వారా ఈ సాధనాలను సరఫరా చేయాలి. రవాణాకి సంబంధమైన గర్భనిరోధక సాధనాలు దేశంలో యిప్పుడు భారీఎత్తున ఉత్పత్తి అవుతున్నాయి ఇతర గర్భనిరోధక సాధనాలు విదేశాలనుంచి దిగుమతి చేసుకుంటున్నాము. వాటినికూడా దేశంలోనే తయారు చేయడానికి కృషి జరుగుతున్నది. ఈ సందర్భంలో ఉత్పత్తి రాంకు పై చెప్పులుయివ్వడం జరిగింది ఇప్పుడు దేశంలో సాలుకు 381.21 మిలియనుల రబ్బరు తొడుగులు తయారవుతున్నాయి. బొంబాయిలో ఒకటి, మద్రాసులో ఒకటి మొత్తం రెండు ఫ్యాక్టరీలు రబ్బరుసాధనాలను తయారు చేస్తున్నాయి. త్వరలోనే మరో రెండు కర్మాగారాలు ఏర్పడతాయి.

ప్రయోగాలు రంగంలో వేగాక, చవుకగా లభించే సమ్మతమైన గర్భనిరోధక సాధనాలను ప్రభుత్వ రంగంలో కూడా తయారు చేసే విషయాన్ని భారత ప్రభుత్వం పరిశీలిస్తున్నది. ప్రభుత్వ వైద్య సంస్థలు మరియు రసాయనిక శాలలో కూడిన గర్భనిరోధక ఔషధాలు తయారవుతున్నాయి. అతి త్వరలోనే మార్కెటులోకి వాగలవు.

కుటుంబ నియంత్రణాన్ని గురించి ప్రజలకు తెలియచేయడానికి కుటుంబ నియంత్రణ దినోత్సవం నిర్వహించడం ఒకచర్య. ఈ సంవత్సరంనిదోత్సవాలు భారీఎత్తున జరపడానికి సన్నాహాలు చేస్తున్నారు. పునశ్చరణ శిబిరాలు, శస్త్రచికిత్సా శిబిరాలు, ఆ సందర్భంలో వినిమాలోళ్లలో కుటుంబ నియంత్రణ శాలలూ సినిమాల ప్రదర్శన, ఆకాశవాణి ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటుచేస్తున్నారు.

అదనపు పన్నుల భారాన్ని తగ్గించడానికై గుప్తధనం బటుపడటం అవసరం

డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు సూచన

కలకత్తా, డిసెంబర్ 17

ప్రస్తుతం భారతదేశంలో 'పన్నుల ఎగవేత' కనిపిస్తూందని పానింగ్ కమిషన్ సభ్యుడు డాక్టరు వి. కె. ఆర్. వి. రావు నిన్నటిరోజున ఇక్కడ చెప్పారు ఈ పరిస్థితిని నివారించి, "పరిమితమైన లక్ష్యాలు చూపకుండా విలువచేసిన గుప్తధనాన్ని వెలికితీస్తే," బహుశః బాలుగల ప్రణాళికాకాలంలో పన్నులభారం తగ్గవచ్చునని కూడా ఆయన చెప్పారు.

జాతీయమండలి ఏర్పాటు చేసిన సభలో డాక్టర్ రావు దేశంలోని ఆర్థికపరిస్థితిని గురించి ఉపన్యసించారు.

జాతీయ ప్రణాళికాశాస్త్రయంత్రాంగం పేర కలిచేసిన మొత్తం రు. 2,500 లు నుండి రు. 3,000 కోట్లు అదనపుపన్నుల రూపంలోనే సమాకూరు చేస్తారని అనుమానించవలసిన అవసరం లేదని డాక్టర్ రావు చెప్పారు. పన్నుల ఎగవేతను నొంగించటంవల్లను, అనుకూలమైన ధరల విధానంవల్లను ధనసేకరణచేసే అవకాశాలు ఉన్నాయి. ఇది కేవలం ప్రభుత్వానికి సంబంధించిన విషయం మాత్రమే కాదు. ధన సేకరణకు సమంజసమైన పద్ధతిలో కృషి అవసరమని కూడా ఆయన చెప్పారు.

ప్రస్తుతం దేశంలో గోచరిస్తున్న ఆర్థిక ఉద్రిక్తత రాబోయే రెండు ఇదే స్థితిలో వుండదని డాక్టరు రావు తెలిపారు. ప్రణాళిక రచయితలు అడిగితే వివిధ అభివృద్ధి కార్యక్రమాల దృష్ట్యా, అధిక ధరలు, ఆహార కొరత మొదలైన కారణాలవలితంగా ఉత్పన్నమైన అసంతృప్తికర పరిస్థితి దీర్ఘకాలం కొనసాగదు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో అధికోత్పత్తి పట్టిష్టమైన పంపిణీ యంత్రాంగం. ఆధునిక వ్యవసాయ పరికరాల పంపిణీవల్ల సత్వర ఫలితాలు కలుగుతాయి, ఉత్పత్తి అధికతరమై, ఉత్పత్తి చారులు, వర్తకులు అక్రమ నిలవలు చేయటంవల్ల, వినియోగదారులు కష్టాలను ఎదుర్కోవలసిన పరిస్థితి తటస్థిస్తే ప్రభుత్వం జోక్యం కలిగించుకొంటుంది. ఉత్పత్తి చారులకు ప్రయోజనకరంగా ప్రభుత్వం సమీకృతమైన ఉత్పత్తి ధరలను కూడా నిర్ణయిస్తుందని డాక్టర్ రావు చెప్పారు.

విద్యా గంధరువు లేక, విరుపేద స్థితిలో ఉన్న 600 లక్షల మంది రైతులు వ్యవసాయోత్పత్తి అధికం చేయాలని శాంతించటం సులువైన విషయం కాదని ఆయన అన్నారు.

సంచనర్ష ప్రణాళికల ద్వారా విశేష ప్రయోజనం పొందిన పారిశ్రామిక వేత్తలలో ఎందరు అధికారాధికోత్పత్తికి దోహదం కలిగించటానికి ఎంతద్రవ్యం పెట్టుబడి పనకూర్చారని ఆయన ప్రశ్నించారు. భారతదేశపు మిశ్రమ ఆర్థికవ్యవస్థలో ప్రైవేటు రంగం గుర్తుకర ప్రాధాన్యం వహిస్తూందని చెప్పారు. ప్రైవేటు రంగంలో ఎరువుల ఫ్యాక్టరీలను నెలకొల్పలేక పోయినందుకు ఆయన విచారం వెలిబుచ్చారు.

ప్రభుత్వ యాజమాన్య రంగం ప్రైవేటు రంగం దేశాభివృద్ధికి సముచితమైన కృషి చేయాలి.

జాతీయరంగంలోని కొన్ని యాజమాన్యంది సమంఘటితులై, పుష్టి చేకూర్చుకొని, కొన్ని నియమిత నిబంధనలను పాటించని అజాంఛనీయ వ్యక్తులను తొలగించాలని ఆయన కోరారు.

ఐ.ఎన్.టి.యు.సి. సభలు వాయిదా పడవు

శ్రీ జి. సంజీవరెడ్డి ప్రకటన

హైదరాబాద్, డిసెంబర్ 17

ఐఎన్‌టియుసి ఉపాధ్యక్షులు, కోశాధికారి శ్రీ జి. సంజీవరెడ్డి మీడియా కారణంగా ఈ నెల 27వ తేదీ నుండి 31వ తేదీవరకు హైదరాబాదులో జరగనున్న అఖిలభారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ 15వ వార్షిక మహాసభలు వాయిదాపడవని ఐఎన్‌టియుసి మహాసభల ఆహ్వాన సంఘ అధ్యక్షులు శ్రీ జి. సంజీవరెడ్డి ఒక ప్రకటన చేశారు.

ఐ.ఎన్.టి.యు.సి. కార్మికులకు చెందిన ఆహ్వాన సంఘం మహాసభలకొరకు భారీ ఏర్పాటులచేస్తున్నట్టుగా ప్రతికా విడుదలకు గాను పత్రికా ప్రతినిధులకుగాను మహాసభకు హాజరయ్యే మనూరు 5 వేల మందికి వసతిగల భోజనవసతి సౌకర్యాలను కల్పించడానికై కృషి చేస్తున్నట్టుగా ఆయన ప్రకటనలో తెలిపారు. మహాసభల ఆహ్వాన సంఘం ఈ నెల 30వ బ్రహ్మాండమైన ఊరేగింపును, బహిరంగసభను ఏర్పాటుచేస్తున్నట్టు శ్రీ జి. సంజీవరెడ్డి వెల్లడించారు ఈ కార్మిక మహాసభలను ప్రారంభించడానికి అంగీకరించిన ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రికి ఆ సమయంలో వీలులేక ఆయన కాశీపోతే ఆయన స్థానానికి కేంద్ర ఉక్కు, గనుల మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి గానీ, లేక కేంద్ర హోంమంత్రి శ్రీ జి. ఎల్. నందాగాని సభలను ప్రారంభించడం జరుగుతుందని ఐ.ఎన్.టి.యు.సి. సభలఆహ్వాన సంఘ అధ్యక్షులు తెలియచేశారు. ఊరేగింపులోను బహిరంగ సభలోను సుమారు 50 వేల మందికి పైగా పాల్గొనుటకుగాలరని ఆహ్వానసంఘం అంచనాపెట్టుకున్నట్టుఆయన పేర్కొన్నారు.

ఐ. ఎన్. టి. యు. సి. మహాసభలు జయప్రదం కావడానికి ఇతోధికంగా సిద్ధాంతాలు ఇచ్చి తోడ్పడవలసిందని ఆయన శ్రామిక వర్గానికి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర పోలీసు వారోత్సవాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 17

ఆంధ్రప్రదేశ్ పోలీసు 7వ వారోత్సవాన్ని నిన్నటిరోజున మోహన్‌మహల్ వద్ద పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎ.కె.కె. నంబియార్ ప్రారంభించారు.

ప్రారంభంలో 5 రేంజీల జట్లు విన్యాసాలు జరిపినాయి. శ్రీ నంబియార్ గౌరవ వందనం స్వీకరించారు. ఈ వందనంలో వ్యాండు వాద్యకారులు గీతాలాపన చేశారు ఆ క్లింగు పోలీసు కమిషనర్ శ్రీ అబ్దుల్ సలాంఖాన్ అతిథులకు స్వాగతం చెప్పారు.

ప్రజావాణి

నేపాల్‌లో పశుబలి

ఆర్యా,

యుద్ధములు కాకుండా యుద్ధేదయగాని యిటీవల పశ్చిమనేపాల్‌లో గల ఒక పురాతన హిందూమందిరంలో నేపాల్ పూజారులు 5 వేల జంతువులను బలియివ్వడం జరిగిందనిచదివాము నైజాజారు అణుబాంబులను ప్రయోగించినప్పటి నుండి జారి పరిణామానక వచ్చిన టక్కెట్టుకు పరిపాదుల్లో యుద్ధ నేపాలిలు యుద్ధ భీతిని విస్మరించుచున్నారు.

మలేషియా, హాంగ్‌కాంగ్ దేశములందలి బ్రిటిష్ సైన్యంలో యుంటున్న వేలాది గూర్ఖా సైనికులను అణుయుద్ధంనుండి రక్షించవలెనని ఉద్దేశంతో 5 వేల పశువులను బలి యిచ్చే దారుణ పాశ్యాండకు కొందరు పూనుకున్నట్టు యీ బలికి గాను నేపాల్ మహారాజుకూడా సహాయం చేసినట్టు గత 8వ తేదీన ఒక హిందీ దినపత్రికలో ప్రకటించబడినది అది చదవగానే మిక్కిలి విచారం కల్గింది కొన్ని వేల పశువులను బలియిచ్చినంత మాత్రమున యుద్ధములు తలెత్తనివి నిర్ధారణ పూర్వకముగా చెప్పుటకు వీలు కలదా? జాగరికత నేడెంతో వృద్ధి అయిందని గర్వించే యీ 20వ శతాబ్దంలోగూడా యిటువంటి పైశాచిక కృత్యములు కొనసాగుట జాగరికతకే తిరని కళంకం కాదా? అసలు యీ దురుద్ధి మొదలో ఏ మహానియనికి పుట్టిందో తెలియకున్నది. మానవజాతికి బహువిధముల సేవ చేయుచున్న గేదెలు విరళంగరుకుల్లైన ప్రజలలో గల మూఢత్వం వల్ల వేలసంఖ్యలో నిర్దాక్షిణ్యంగా అశాంతి మరణము పశువులు మిగుల గ్రహణీయం యుద్ధములు చెలరేగుటకు అవకు మూలకారణమేది! ప్రపంచ ప్రశ్యాతగన్న జార్జి బెర్నార్డ్‌షా, ఇంగ్లాండు ప్రసిద్ధులైన యెందరో మహామహులు చెప్పినట్లు పశువులను చంపి, వాటి మాంసమును ప్రజలు, దేశాధిపతులుజరగించుటవలనే యుద్ధములపై యుద్ధములు జరుగుచున్నాయి. పశుహత్యలు మనవహత్యలే దారి తీస్తుందనేది సత్యం. ప్రపంచమందలి అన్నిరకముల వారు వారివారి దేశాలలో పశుహత్య లేకుండాచేస్తే అక్షణం నుండి యుద్ధమనే మాటయే వినబడదు.

జీవకారుణ్య ఉద్యమ కార్యకర్తలు పశుపక్షాదుల నిరసించే ఇతర జాగరికులు నేపాల్ ప్రభుత్వానికి అభినందనలు తెలుపుచూ, మరోపారి ఇంతటి ఘోర హింసాకాండ జరగకుండా నివారించడానికి కృషి చెయ్యాలని ప్రార్థిస్తున్నాను.

వేలా రామకృష్ణ

అర్గనైజర్, జీవకారుణ్యసంఘం గుంటూరు.

* * *

విద్యా ప్రమాణాలు దిగజారుతున్నస్థితి

ఆర్యా,

దేశంలో విద్యా ప్రమాణాలు స్థాయి జారాటికి దిగజారుతున్న విషయం అందరికీ తెలిసినదే ఉపాధ్యాయులు పని గంటలను హెచ్చించడం మంచిదే పని ఇటీవల ముఖ్యమంత్రి వక్కాణించారు. అసలే ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఉపాధ్యాయుడు ఎక్కువసేపు పని చేయగలడా? ఒక వేళ నిర్బంధంగా పనిచేయించినా తన విధ్యుక్తధర్మాన్ని సరిగా నిర్వర్తించగలడా? అనే విషయాన్ని సరిగా పరిశీలించడం అవసరం. అవిధంగా పరిశీలించడం, ప్రకటనలుచేయడం సమర్థనీయం కాదు.

విద్యా వ్యవహారాలలో రాజకీయ జోక్యం కలుగకుండడంవల్ల కూడా ఉపాధ్యాయుల కృషికి భంగం వాటిల్లి తద్వారా విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయి. జిల్లా పరిషత్తు ఆధ్వర్యంలోఉన్న పాఠశాలలో ఉపాధ్యాయులు పరిణామ లివిధయం అందరికూ తెలిసినదే. లోపములు పరిశీలించాలి కూడా పరిగణించడవు. ఉపాధ్యాయుని నియామకంవిషయంలో ఎవరూ శ్రద్ధ తీసుకోరు. కృషిశ్రద్ధా సంబంధగల్గితే అ సభ్యుడుబోధించే ఉపాధ్యాయుని విద్యాశాఖవారు పంపాలని కోరుతారు. ఈ పరిస్థితులలో జిల్లా పరిషత్తువారి నుండి వివరాలు తెలుసుకుంటే మంచిది విద్యాశాఖను కేంద్ర ప్రభుత్వఆధీనంగా చేయడం మంచిది. ఉపాధ్యాయుల పరిస్థితి మెరుగుపడితే వారు పంతృ విధిని శ్రద్ధగా చెప్పినా ప్రయోజనం లభించగలదు.

విద్యా ప్రమాణాలను పెంచుగుపరచడానికి విజ్ఞాన్మాత్మకమైన చర్యలు గైకొనడం అవసరం.

ధారాసింగ్

విజయవా

ఆకాశవాణి

శనివారం
19-12-1964

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోహెర్జ్)

ఉ 6.30 సుప్రభాతం. కార్యక్రమ వివరణ 6.40 ఆంగ్లములో వార్తలు 6.45 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే) 6.55 మాతృముద్రవళి: 7.00 తెలుగులో వార్తలు 7.15 సంకీర్తనలు (భక్తిపాటలు) 7.31 ఎస్. రమణి: వేణువు పల్లవం సంతీవలాపు: వేణువు 7.45 భజ్వాలి, బాట్ 8.00 ఆంగ్లములో వార్తలు 8.15 విజయవాడ నుండి రిలే 9.00 వార్తావరణ సూచన, ప్రసార సమాప్తి.

మ: 12.35 కార్మికుల కార్యక్రమం 1.00 రేడియో కళాశాల (విజయవాడ నుండి రిలే) 1.30 స్వరవల్లరి: నిలయ విద్వాంసులు 1.40 హిందీలో వార్తలు 1.50 తెలుగులో వార్తలు 2.00 వార్తావరణ సూచన, 2.10 ఉర్దూలో వార్తలు 2.10 ప్రసార సమాప్తి.

సా: 6.00 స్టూడియో ప్రసారములు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 ప్రసిద్ధ కళాకారుల సంగీతం (హైదరాబాద్ నుండి రిలే) 6.30 గ్రామీణ కార్యక్రమము 7.00 తెలుగులో వార్తలు 7.15 హైదరాబాద్ నుండి రిలే 7.30 చిత్రసీమ 7.45 వాటిక (విజయవాడ నుండి రిలే) 8.00 హైదరాబాద్ నుండి రిలే 8.20 పద్యగేయం (ఉర్దూ) 8.45 ఈ మావిపు పాట 8.50 నిలాము సంగీతం 9.00 ఆంగ్లములో వార్తలు 9.15 ఉర్దూలో వార్తలు 9.30 అలం భారత సంగీత కార్యక్రమము (ఢిల్లీ నుండి రిలే) 11.00 ఆంగ్లములో వార్తలు 11.05 వార్తా సారం సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

కడప

264.6 మీ (1130 కిలోహెర్జ్)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోహెర్జ్)

సా 6.00 నుండి రా 9.30 వరకు

60.12 మీ (4990 కిలోహెర్జ్)
(హైదరాబాద్ మాత్రమే)
ఉ 6.30 హైదరాబాద్ ఎ నుండి సుప్రభాత ప్రసారం.

60.12 మీ (4990 కిలోహెర్జ్)
8.00 హైదరాబాద్ ఎ నుండి 9.00 వార్తావరణ సూచన ప్రసార సమాప్తి.

41.03 మీ (7140 కిలోహెర్జ్)
(హైదరాబాద్ మాత్రమే)
సా 10.20 హైదరాబాద్ ఎ నుండి 11.00 ఎస్. సుబ్బులక్ష్మి 3.10 యెంకటి పాటలు: గత్నం. లక్ష్మి ఎమ్ కాళముర్తి 3.20 హైదరాబాద్ బి నుండి 3.20 ప్రసార సమాప్తి.

3.30 హైదరాబాద్ ఎ నుండి 5.10 వార్తల తమాప్తి.

60.12 మీ (4990 కిలోహెర్జ్)
సా 6.00 హైదరాబాద్ ఎ నుండి 6.30 గ్రామస్థుల కార్యక్రమము 7.00 తెలుగులో వార్తలు 7.15 గ్రామస్థుల కార్యక్రమము 7.30 హైదరాబాద్ ఎ నుండి 8.00 వి. ఎస్. అవంతరావు వీణ 8.45 హైదరాబాద్ ఎ నుండి 9.15 జానపద గేయాలు 9.30 హైదరాబాద్ ఎ నుండి 11.05 వార్తావరణ సూచన, ప్రసార సమాప్తి. ఆకస్మికమన.

విజయవాడ

357.1 మీ (840 కిలోహెర్జ్)

ఉ 6.30 సుప్రభాతం, తిరుప్పావై పాసురాలు ప్రసారం విశేషాలు 6.40 ఆంగ్లములో వార్తలు 6.55 భక్తిరంజని 7.00 తెలుగులో వార్తలు 7.15 సంగీత శిక్షణ 7.30 వాద్య బృందం 8.00 ఆంగ్లములో వార్తలు 8.15 ప్రాంతీయ 8.30 ఎమ్. రాధా శ్రీహరి 9.00 ప్రసార సమాప్తి.

మ: 12.30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే) 1.30 వార్తలు-వ్యాఖ్యలు 1.40 హిందీలో వార్తలు 1.50 తెలుగులో వార్తలు 2.00 వార్తావరణ సూచన, 2.00 ప్రసార సమాప్తి.

సా: 6.00 స్టూడియో ప్రసారములు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 ప్రసిద్ధ కళాకారుల సంగీతం (హైదరాబాద్ నుండి రిలే) 6.30 గ్రామీణ కార్యక్రమము 7.00 తెలుగులో వార్తలు 7.15 గ్రామస్థుల కార్యక్రమము 7.30 వార్తలు ముందు జరిగిన మార్పులు-పాంథిరంగంలో పద్మనంగం గోపరాజు రామచంద్రరావు 7.45 పింగారి దండు వాటిక రచన: నీలంరాజు శ్రీనివాసరావు 8.00 కల్పనా-గీతాలు కోరిన పాటలు 8.45 లలిత సంగీతం 9.00 ఆంగ్లములో వార్తలు 9.25 నిలాము సంగీతం 9.30 అలం భారత సంగీత కార్యక్రమము (ఢిల్లీ నుండి రిలే) 11.00 ఆంగ్లములో వార్తలు 11.05 వార్తా సారం సూచన, ప్రసార సమాప్తి. ఆకస్మికమన.

వంగూరు హైస్కూలు విద్యార్థిసంఘ కార్యదర్శి ఎన్నిక

కల్వకుర్తి, డిసెంబర్ 17

కల్వకుర్తి తాలూకా వంగూరులోని జిల్లాపరిషత్తు హైస్కూలు విద్యార్థి సంఘ కార్యదర్శిగా శ్రీ టి. మల్లారెడ్డి ప్రత్యర్థి శ్రీ వసాన్ రెడ్డితో పోటీచేసి 49 ఓట్ల మెజారిటీతో ఎన్నికైనారు. కార్యదర్శి శ్రీ జానీబాషా యిచ్చిన వార్తావాద ఈ ఎన్నిక జరుపవలసిన అవసరం ఏర్పడింది.

నగరంలో నేడు

ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం యొక్క కార్య నిర్వహణ సమితి సమావేశము సాయంత్రం 6 గంటలకు హిమాయత్‌నగర్ లోని తెలుగుదేశ ప్రెస్ కార్యాలయములో జరుగుతుంది.

* * *

రాత్రి 8.20 గంటలకు హైదరాబాద్ సాయంకళాశాల తెలుగు సారస్వత సమితి ఆధ్వర్యాన జరిగే సభలో ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగు శాఖాధిపతి డాక్టర్ దివాకర్ల వెంకటావధాని గారు "అముక్తమాల్యద"పై ప్రసంగిస్తారు.

మోండా మార్కెటువద్ద లైసెన్సులేని పండ్ల వ్యాపారం

డిపో వర్తకుల అభ్యర్థన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికింద్రాబాద్, డిసెంబర్ 17

సికింద్రాబాద్‌లోని మోండా మార్కెట్, మార్కెట్ గేటు పరిసరాలలోను బాడ్వేలు ఆక్రమించుకొంటున్న డిపో యజమానులు సికింద్రాబాద్ డివిజన్ మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్‌కు విజ్ఞప్తి పత్రం సమర్పించారు. మార్కెట్ యొదుట తోపుడు బండి మీద దాదాపు 80 మంది లైసెన్సులు లేకుండా పండ్ల వ్యాపారం జరుపుకొంటూ, మార్కెట్‌లోకి జరిగే కూరగాయలకు అంతరాయం కలిగిస్తూ, అంటివండు తొక్కలు రోడ్డుపైన విసరివేయటంవల్ల కాలిపడక వచ్చేవారికి ఇబ్బందులు కలిగిస్తున్నారని ఈ విజ్ఞప్తి పత్రంలో పేర్కొన్నారు. అరటి తొక్కల వల్ల కాళ్ళకు గాయాలు కావడం కారణంగా మార్కెట్‌లో ఫాన్సీ డ్రెస్ షాప్ యజమాని కాలుజారిపడి తీవ్ర గాయాలకు గురియైనాడు. ఇటీవల శస్త్రచికిత్స చేసిన తరువాత అయన విశ్రాంతి తీసుకొంటున్నాడు. కూరగాయలు దుకాణదారులకు మార్కెట్టు మూసివేసి పెంటెంటు ప్లాటు మీద పీటు వేసుకొటం చేశారు. ఈ దర్యాప్తు అసమ్మతి సూచనగా వారు మార్కెట్టు మూసివేసి పెంటెంటును తొలగించాలని కోరుతూ ఊరేగింపు జరిపారని తెలుస్తోంది.

మెయిన్ రోడ్డుపైన కూరగాయలకు అంతరాయం కలిగించే పండ్ల వ్యాపారాలు బండ్లను తొలగించవలసినదిగా ట్రాఫిక్ పోలీసు సిబ్బందిని అడిషనల్ హెల్త్ ఆఫీసర్ సిబ్బందిని ఆదేశించారని ఆంధ్రభూమి ప్రతినిధికి తెలిపారు.

రిజిస్ట్రేషన్ జరుగు సినిమా థియేటర్ కెందిన కార్పొరేషన్ పన్నుపై శ్రీ కాశయ్య అడిషనల్ కమిషనర్‌కు విజ్ఞప్తిపత్రం సమర్పిస్తూ, సికింద్రాబాద్ కైలాసనగర్ మొదటుఉన్నలాన్ గార్డెన్ అనినీతికర కార్యకలాపాలకు వినియోగించబడుతూందని ఫిర్యాదు చేశారు.

హైకోర్టుప్రెస్ సిబ్బంది సంఘ ఎన్నికలు

హైదరాబాద్, డిసెంబర్ 17

ప్రభుత్వ ప్రెస్ ఉద్యోగుల సంఘానికెందిన హైకోర్టుప్రెస్ సిబ్బందిసంఘం ఐ. ఎన్. టి. యు. సి.) మాతృసంస్థ వర్గానికి ఈక్రిందివారు ఎన్నికైనారు:- అధ్యక్షుడుపోర్యక్షులు శ్రీయుతులు శంకరరావు, ఎస్. ఆర్. స్వామి. ప్రధాన వయస్క కార్యదర్శులు శ్రీయుతులు కె. కోటేశ్వరరావు కె. పి. పాలమన్ కార్యాలయం కార్యదర్శి శ్రీ పి. సత్యనారాయణ. కోశాధికారి శ్రీ ఎం. ఎస్. భూషణం. అర్థసైతింగ్ సెక్రటరీ శ్రీ ఎస్. జి. రసూల్. ఎన్నికలపందర్భంలో జరిగిన సంఘ సర్వసభ్య సమావేశానికి శ్రీ రామస్వామి అధ్యక్షతవహించారు అవంతరావు వీణ 8.45 హైదరాబాద్ ఎ నుండి 9.15 జానపద గేయాలు 9.30 హైదరాబాద్ ఎ నుండి 11.05 వార్తావరణ సూచన, ప్రసార సమాప్తి. ఆకస్మికమన.

కుటుంబ నియంత్రణలో ఉత్తమ కృషిచేసిన సమితికి బహుమతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 17

కుటుంబ నియంత్రణ వ్యాప్తిలో విశిష్టమైన కృషిచేసినందుకు రాయలసీమ సమితులకు, పంచాయతీలకు సగటు బహుమతినిఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తున్నది.

కుటుంబ నియంత్రణ కార్యక్రమంలో తృప్తకలిగే ఆధ్యక్షత వహించిన పంచాయతీరాజ్యశాఖ ప్రభుత్వ కార్యదర్శి శ్రీ ఎ. కృష్ణస్వామిఅయ్యంగార్ ఇక్కడ పైన పేర్కొనినవిషయం వెల్లడించారు.

మేయరు శ్రీ బాలాజీ ఎమ్ ఎ హాలులో ప్రారంభోత్సవం జరిపారు.

కుటుంబ నియంత్రణోద్యమ వ్యాప్తికి పంచాయతి సమితి స్థాయిలో ప్రత్యేక స్థాయి సంఘం నెలకొల్పాలనే మాదవకు శ్రీ అయ్యంగార్ అంగీకరించలేదు. ఇటువంటి కమిటీలవల్ల ప్రయోజనములుగదని అనుభవంవల్ల ధృవపడిందని అయన పేర్కొన్నారు.

కుటుంబ నియంత్రణోద్యమ వ్యాప్తికి విశిష్టమైన కృషి చేసిన ఉత్తమ పంచాయతి సమితికి, పంచాయతీకి సగటు బహుమతిని ఇవ్వాలనే యోచన పరిశీలనా దశలో వుందని అయన చెప్పారు. బహుమతి నిమిత్తం ఒకరిద్దరి పేర్లు చేయాలని పంపించినట్టు అయన పేర్కొన్నారు.

దేశంలో మరణముల సగటు స్థాయి తగ్గింది. కాని జననముల నిష్పత్తి తగ్గలేదని శ్రీ అయ్యంగార్ వివరించారు. కాబట్టి జననములస్థాయి తగ్గించటానికి సర్వతోముఖమైన కృషి జరగాలి దీనికి కుటుంబ నియంత్రణ మొక్కటే మార్గం. కుటుంబ నియంత్రణాన్ని జాతీయ ప్రణాళిక స్థాయిలో పరిగణించాలి. డాక్టర్లు, పారామెడికల్ కార్యకర్తలు, ఈ కృషిని పేరాశత్యంతో స్వీకరించాలి.

కుటుంబ నియంత్రణ సందేశాన్ని పేద ప్రజానీకానికి బోధించాలని శ్రీ వ్యాంకాయ్ చెప్పారు.

శిశు సంక్షేమ కేంద్రాలకు, కార్పొరేషన్ పైన్ ప్రధానాలకు, కుటుంబ నియంత్రణ కేంద్రాలను కార్పొరేషన్ తరుపున సర్దుబాటుచేయాలని, కార్పొరేషన్ కుటుంబ నియంత్రణ సంఘం అధ్యక్షులు శ్రీయుతులు ఎల్. ఎన్. గుప్త సూచించారు. మున్సిపల్ కార్పొరేషన్ పన్నులు తమ బాధ్యతలో కమిటీలు వేసుకొటం చేసి కుటుంబ నియంత్రణానికి ప్రచారం చేయాలని ఆమె చెప్పారు.

ప్రతిసంవత్సరమూ సమితి జిల్లాకు ఒక చక్కబడ్డమైన స్థాయి సంఘాన్ని నెలకొల్పాలని ప్రజారోగ్య శాఖ అసిస్టెంటు డైరెక్టర్ శ్రీమన్నారావు సూచించారు.

ప్రారంభంలో ప్రజారోగ్యశాఖ డైరెక్టర్ గులాం మహమ్మద్ అతిథులకు స్వాగతం చెప్పారు. కార్పొరేషన్ కుటుంబ నియంత్రణ సంఘం గౌరవ కార్యదర్శి శ్రీమతులు చదా వారోత్తమ రెడ్డి వందన సమర్పణ గావించారు. ఈ సందర్భంలో ప్రజారోగ్య శాఖ కుటుంబ నియంత్రణ ప్రదర్శనం ఏర్పాటుచేసింది.

పాకిస్తాన్‌లో పత్రికా స్వాతంత్ర్యంపై గొడ్డలి పెట్టు

కరాచీ, డిసెంబర్ 15 (పి.టి.ఐ)

ఇటీవల పాకిస్తాన్ ప్రభుత్వం (1963) ఇటీవల పాకిస్తాన్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సవరణలు ఉదారమైన చర్యలు అనే ప్రభుత్వ అభిప్రాయాన్ని పాకిస్తాన్ వార్తా పత్రికల సంపాదకుల మండలి తిరస్కరించింది.

"పూర్వపు అర్డినెన్సు సవరణలను దలించటానికి బదులుగా, ప్రస్తుత సవరణలు కఠినతరం చేశాయని" వార్తా పత్రికా సంపాదకుల మండలి స్థాయీ సంఘం తీర్మానించింది.

మిరప పొడిలో తారుపొడికలిపి అమ్మిన నేరస్థునికి జరిమానా

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 17

హిమాయత్‌నగర్ లోని ఒక కిరాణా కొట్టు యజమాని కారుపొడి కలిపిన మిరపపొడి అమ్మిన నేరానికి నిన్నటి రోజున 6వ నగర మేజిస్ట్రేటు శ్రీ రామబాలాయణ్ రెడ్డి వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తూ, జరిమానా చెల్లించని పక్షంలో 6 నెలలు కఠిన శిక్ష అనుభవించాలని తీర్పు చెప్పారు.

నేపాల్‌లో భూటాన్ అధికారుల భారత వ్యతిరేక ప్రచారం

కాట్మాండు, డిసెంబర్ 17 (పి టి ఐ)

భూటాన్ నుండి పారిపోయివచ్చిన మాజీ పైనిలాధికారులు భారత వ్యతిరేక ప్రచారాన్ని ఇంకా సాగిస్తూనే వున్నారు

బ్రిగేడియర్ తంగ్బీ ప్రతినిధిని చెప్పుకొంటున్న లెఫ్టినెంట్ కర్నల్ పెంతోంగ్ నిన్న ఇక్కడి పత్రికాగోష్ఠి జరిపి ఇండియాపై అరోపణలను మరోసారి పునరుపు పెట్టాడు.

భారత వ్యతిరేక ప్రచారాన్ని అనుమతించబోమని ప్రధాని డాక్టర్ తులసీగిరి వాగ్దానమిచ్చినప్పటికీ భూటాన్ అధికారులు దుష్ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.

భరతఖండం ఉత్తర దిక్కుగా రెండువేల మైళ్లు గమనం

న్యూఢిల్లీ, డిసెంబర్ 17 (పి టి ఐ)

ఇండియా ఉత్తర దిశగా 2 వేల మైళ్ళదూరం పయనించింది. భారత దేశంలని కొన్ని శిలలు 250 నుండి 300 కోట్ల సంవత్సరాల నాటివి.

అంతర్జాతీయ భూగర్భ శాస్త్ర వేత్తల 22వ మహాసభలో శాస్త్రజ్ఞులు పై విషయాలను చెప్పారు.

హిందూ మహాసముద్ర గర్భం గురించి శాస్త్రజ్ఞులు కొందరు ప్రత్యేకంగా చర్చలు జరిపారు. ఈ పద్దతులను డాక్టర్ డి. ఎన్. వాడియా ప్రారంభించారు.

భూమండలంపై మొదట వేలయావత్తు పక్క ఖండంగా ఉండేదని మిగతా ప్రాంతం జలమయమని, అతలాది సంవత్సరాలు గడచిన కొద్దీ పక్క ఖండమైనవేల కొన్ని ఖండాలై తలోక దిక్కున పయనించాయని శాస్త్రవేత్తల విశ్వాసం. ఈ సిద్ధాంతం ప్రాతిపదికగా చేశాలు అనుకూలిస్తే మండి పయనించడమన్న విశ్వాసం కలుగొనడం జరిగింది.

రాష్ట్రపతితో సోషలిస్టు నాయకుడు ద్వివేది చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 17

యు ఎన్. ఐ

లోక్‌సభలో సంయుక్త సోషలిస్టు పక్షం నాయకుడు శ్రీ యస్. యమ్ ద్వివేది నిన్న రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌ను కలిశారు ఒరిస్సా ముఖ్యమంత్రి బిజూ పట్నాయక్ మాజీ ముఖ్యమంత్రి బిజయానంద పట్నాయక్‌లపై గల అరోపణలను గురించి జరిపిన విచారణను త్వరలో ముగించి నిర్ణయం తీసుకోవాలని శ్రీ ద్వివేది రాష్ట్రపతికి విజ్ఞప్తి చేసినట్టు తెలుస్తున్నది.

రాష్ట్రపతికి సమర్పించిన అరోపణల పత్రంలో పంతకం చేసినవారిలో శ్రీ ద్వివేది కూడా ఉన్నారు.

ఈ విచారణను త్వరలోపూర్తిచేసి నిర్ణయం తీసుకోవాలని లోక్ సభ కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ హరేకృష్ణ మెహతాబ్ ప్రధానమంత్రిని కోరినట్టు తెలుస్తున్నది.

శ్రీ బిజయానంద పట్నాయక్ నిన్న కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌తో కలిసి ఈ అరోపణలను గురించి చర్చించినట్టు తెలుస్తున్నది.

రైలుకట్టను ప్రేల్చివేయడానికి కుట్ర

షిల్లాంగ్, డిసెంబర్ 17 (పి టి ఐ)

అస్సాం - బాంగ్లాదేశ్ సరిహద్దు ప్రాంతంలో దిమాపూర్ కు ఉత్తరంగా వజగాన్ రైల్వేస్టేషన్ సమీపాన రైలు కట్టను పేలి చేయడానికి పెట్టబడిన గనిని రైల్వేపోలీసులు కనుగొన్నారు.

పట్టాలక్రింద కనిపించిన అరుపొన్న మందును పరీక్షనిమిత్తం కోహిమాలో నిపైనిలాధికారులకు పంపించారు

కోర్టు ధిక్కార నేరారోపణ వ్యవహారంలో గుంటూరు మున్సిఫ్‌కు హైకోర్టునోటీసు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 17

గుంటూరుజిల్లా వవహార మార్కెటింగ్ సొసైటీ వజాన సొసైటీ అధ్యక్షుడు శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి చాలులేనివ కోర్టు ధిక్కార అభియోగ పత్రాన్ని పురస్కరించుకుని గుంటూరు డిస్ట్రిక్ట్ మున్సిఫ్ శ్రీ జి కాశీశ్వర రెడ్డికి రాష్ట్ర హైకోర్టు డివిజన్ బెంచ్ నోటీసులు జారీచేసింది.

డివిజన్ బెంచ్‌లో న్యాయాధిపతులైన జస్టిస్ న్యాయమూర్తి శ్రీ పి. సత్యనారాయణరాజు, న్యాయమూర్తి శ్రీ వెంకటేశం ఉన్నారు.

ఈ వ్యవహారం కొంత ప్రాముఖ్యం కలిగిన విషయాలకు అప్కారమిమన్నందున కోర్టుకు తోడ్పడవలసిందిగా అడ్వొకేట్ జనరల్‌ను కోరుతున్నట్టు డివిజన్ బెంచ్ పేర్కొన్నారు.

శ్రీ చంద్రమౌళి తమ అభియోగ పత్రంలో తాను మార్కెటింగ్ సొసైటీకి అధ్యక్షుడనని, గుంటూరు జిల్లా వ్యవసాయ సొసైటీకూడా అధ్యక్షుడనని ఈ హోదాలో తాను గుంటూరులో అధికార పక్షాన్ని ప్రతిఘటిస్తున్నానని తెలియజేశారు. జిల్లా మార్కెటింగ్ సొసైటి డైరెక్టర్ల పోస్టు పదవి కాలం డిసెంబర్ 31వ తేదీతో సమాప్తమౌతుంది. ఇప్పటి డైరెక్టర్లు తిరిగి ఎన్నిక కాకుండా నివారించే ఉద్దేశంతో ఎన్నికలను తంత్రపూర్వకంగా జరపదలచి. అందుకుగాను శ్రీ టి. ఆర్. రెడ్డి అనే వ్యక్తిని ఎక్స్‌ఫేస్ అధికారిగా అధికారపార్టీ నియమింపజేసినదని శ్రీ చంద్రమౌళి పేర్కొన్నారు.

అధికార పక్షం తర్యపై తాను హైకోర్టులో రిట్ పిటిషన్ కాలు చేసుకోవడం చూచి వవహార సంఘాల రిజిస్ట్రారు కొత్త ఎక్స్‌ఫేస్ అధికారిని నియమించాలని హైకోర్టు ఆదేశించడం జరిగిందని పిటిషనర్ తెలిపారు. అటు తర్వాత శ్రీ టి. ఆర్. రెడ్డిస్థానే హైదరాబాద్ జాయింట్ రిజిస్ట్రార్ శ్రీ శ్రీ హనుమంతరావును ఎన్నికల నిర్వహణాధికారిగా నియమించడం జరిగిందని శ్రీ చంద్రమౌళి ఇంకా దిగువ విషయాలను పేర్కొన్నారు.

నవంబర్ 11వ తేదీన ఎన్నికలు జరగవలసి వుండగా అంతకు ఒకరోజు ముందు మొదటి ప్రతివాది అయిన శ్రీ టి. తక్షశాలెడ్డి, రెండవ ప్రతివాది అయిన గుంటూరు డిస్ట్రిక్ట్ మున్సిఫ్ జాయింట్ రిజిస్ట్రార్ ఎన్నికలు ఆపవలసిందిగా కాకుండా కాలాన్నాలని నిలుపుదల ఉత్తర్వులు ఇవ్వాలని అర్థించారు. హైకోర్టు ఉత్తర్వు మొదటి ప్రతివాదికి తెలుపుగలదని. ఇంటర్ లోని అరోపణలుకు విషయాన్ని రెండవ ప్రతివాదికి వ్రాసి పంపాయని శ్రీ చంద్రమౌళి తమ అభియోగ పత్రంలో పేర్కొన్నారు. ఉత్తర్వు గురించి తెలిసినకూడా మొదటి ప్రతివాది కాలాన్నాలికి నిలుపుదల ఉత్తర్వును కోరాడని. వెంటనే ప్రతివాది నిలుపుదల ఉత్తర్వు ఇవ్వాడని. ఆ విధంగా ఉభయులూ హైకోర్టు ఉత్తర్వును ధిక్కరించారు అయన వివరణకు ప్రతివాదులుఇద్దరిపై కాకోర్టుధిక్కార చేశారనిగాను చర్యలు తీసుకోవాలని పిటిషనర్ హైకోర్టును అభ్యర్థించారు.

మొదటి ప్రతివాదికి నోటీసు జారీచేయాలని డిసెంబర్ 11వ తేదీన హైకోర్టు ఉత్తర్వు చేసింది. రెండవ ప్రతివాది విషయమై నిర్ణయాన్ని అప్పుడు కాయమని చేసింది డిసెంబరు 15 తేదీన కేసు విచారణ జరిగినప్పుడు రెండవ ప్రతివాదికి కూడా నోటీసు పంపాలని న్యాయమూర్తులు ఉత్తర్వులు ఇచ్చారు.

మార్కెటింగ్ సొసైటి వజాన శ్రీ పి. వి. కౌండరిపాండులు.

అయూబ్ ఎన్నికల ప్రచార సభలో అవహేళనలు

కరాచీ, డిసెంబర్ 17 పి టి ఐ.

ప్రెసిడెంటు అయూబ్‌ఖాన్ నిమిత్తం ఉదయం ఇక్కడి నియోజక వర్గంలో ఎన్నికల ప్రచారం నిమిత్తం ఏర్పాటు చేసిన ఒక సభలో ఉపన్యాసిస్తూండగా ఉత్తర్వులకు లైకులు కొందరు పత్రికలు ఎగతాళి చేశారు.

అనంతరం 2వ తేదీనాడు జరిగే ప్రెసిడెంటు ఎన్నికల సందర్భంలో ఎలక్షన్ కమిషనర్ దళంవారిగా ఏర్పాటుచేసిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో విస్తృత సభ జరపనది.

కరాచీ నుండి, పారుగుజిల్లాలైన లాస్ బెల్లా నుండి వచ్చిన దాదాపు 2000 మంది పత్రికలు ప్రతినిధుల సంయుక్త కార్యక్రమ ఎన్నికల సుప్రీం "లాంతరు" చిహ్నాన్ని దరించి ఇక్కడికి వచ్చారు. పూతిన జిల్లా ఇక్కడికిరాగానే "జారందరు"తోంచాడ్ "నినాదాలు చేశారు. ఎన్నికల సభలో అమె ఉపన్యసించి వెళ్లిపోయారు.

ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ ఎన్నికల ప్రచారసభకు న్యాయమూర్తి మహమ్మద్ ఇక్బాల్ అధ్యక్షత వహించారు. ప్రెసిడెంట్ అయూబ్ ఉపన్యసించే సమయంలో నినాదాలు చేయవద్దనీ, అంతరాయాలు కలిగించవద్దనీ మహమ్మద్ ఇక్బాల్ కోరగా కలిగించుకొని ఒకటి రెండు సార్లు అయూబ్ కు అడ్డు పెట్టడమైనది.

మోసగించిన నేరంపై ఇద్దరి అరెస్టు

జనగాం, డిసెంబర్ 17

గ్రామాలలో తిరిగి అయూగ్రామస్థులను మోసపుచ్చి వారివద్దనున్న అప్పులు బంగారాన్ని పిమరోలిలోగోలుపరగలను యిచ్చేవారన్న అరోపణపై విజయవాడకు చెందిన ఇద్దరువ్యక్తులను స్థానిక పోలీసు అధికారులు ఈ నెల 14న అరెస్టుచేసి వారిపై 420, సెక్షన్ క్రింద కేసుపెట్టారు. ఈ కేసుపై దర్యాప్తు జరుగుచున్నది.

బజాజ్

ఖగోళ దూరదర్శిని
హైదరాబాద్ గగనసీమను
శోధించుతున్నది



హైదరాబాద్ చుట్టూరా దిక్చక్రం వరకు విస్తరించి ఉన్న ప్రకృతి సౌందర్యం, అపై గగన సీమ నేటినుండి హైదరాబాద్ వాసులకు సమీపమవుతుంది. నేడు బజాజ్ ఎలెక్ట్రికల్స్ లిమిటెడ్ వైర్యక్ శ్రీ కమలనయన బజాజ్ హైదరాబాద్ ముసీసివల్ కార్పొరేషన్ తరుపున నెహ్రూ పార్కు మీద నెలకొల్పడానికి కొత్తగా నిర్మించిన బజాజ్ ఖగోళ దూరదర్శినిని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి అందజేస్తారు.
మన దేశంలో మొదటి భారతీయ ఇంజనీర్లు చేత డిజైన్ చేయబడి, కడుపులతో పనా పూర్తిగా మనదేశంలో పూజాలోని బజాజ్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ పరికరాల విభాగంలో నిర్మితమైనది ఈ దూరదర్శిని.
బజాజ్ ఎలెక్ట్రికల్స్ లిమిటెడ్ వారు దృశ్య, శ్రవ్య, విద్యుత్ గణక యంత్ర పరికరాలను సరఫరాచేసి రక్షణ, పారిశ్రామిక విద్యారంగాల అవసరాలను తీరుస్తున్నారు.
పెక్కురకాల విద్యుత్పరికరాలను ఉత్పత్తి చేసి సామాన్యప్రజలకు జీవిత సౌఖ్యాలనుకూడా సమకూరుస్తున్నారు.

బజాజ్ ఎలెక్ట్రికల్స్ లిమిటెడ్

లక్డీకాపుల్ రోడ్, హైదరాబాద్

'విదేశ దౌత్యకార్యాలయాలకు రహస్య సమాచారం చేరవేసే వారికి ఉరిశిక్షలు వెయ్యాలి'

లోక్‌సభలో సోషలిస్టు సభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబర్ 17 (పిటిఐ) రహస్య సమాచారాన్ని విదేశ దౌత్య కార్యాలయాలకు చేరవేసిన వారిని, దేశద్రోహ నేరం క్రింద విచారించి, ఉరిశిక్ష విధించాలని నేడు లోక్‌సభలో ముగ్గురు వామపక్ష సోషలిస్టు సభ్యులు, శ్రీ హేం కాలాణీ శ్రీ హెచ్. వి. కామత్, శ్రీ జార్జ్ ఫెర్నాండిజ్ పార్లమెంటులో డిమాండ్ చేశారు.

ఇటువంటి వ్యక్తులపట్ల ఎలాంటి దయాదాక్షిణ్యాలు చూపటం జరగదని కాలాణీ విషయంలో ప్రభుత్వానికి తగిన చర్యలు తీసుకోవలసిన కఠిన చర్యలు తీసుకొంటామని, హోంమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా సభకు హామీ ఇచ్చారు.

రేవులో గూఢచారి ముఠా కార్యకలాపాలు, కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీల సభ్యులు ఉభయులు అందోళనను వ్యక్తంచేస్తూ ప్రభుత్వం ఎక్కువ అప్రమత్తతో వుండాలని కోరారు.

హోంమంత్రిత్వ శాఖ తరుచుగా పరిచేయటంలేదని పార్లమెంటు సభ్యులు కేరళంలోని ప్రజలు అభిప్రాయపడుతున్నారని కాంగ్రెస్ సభ్యురాలు శ్రీమతి యశోదా రెడ్డి చెప్పారు. ఇక మీదట ఇటువంటి కాలాణీ కూడా ఉరికి అవకాశం ఇవ్వకుండా వుండటానికి హోంమంత్రి హామీఇవ్వాలని అమె కోరారు.

ఢిల్లీలోని ఒక దౌత్యకార్యాలయంలో కాలాణీ రహస్య సమాచారం చేరవేసిన వంటకు. ప్రభుత్వ రహస్యాల చట్టం క్రింద "ఒక ప్రమాదకరమైన" కేసులో 7 మందిని అరెస్టు చేశారని, ప్రారంభంలో హోంమంత్రి చెప్పారు.

నిన్న లోకసభలో పార్టీలకు చెందిన కొందరు సభ్యులు ప్రతిపాదించిన కాలింగ్ అటెన్షన్ తీర్మానానికి శ్రీ నందా సమాధానం చెప్తూ, ఈ కేసు వ్యవహారంలో పాల్గొనడంలేదని అన్నారు. ప్రస్తుతం తీవ్రంగా కొనసాగుతున్న దర్యాప్తు మాత్రమే, అత్యవసరమైన అన్ని ఆధారములు సేకరించాలో కేసును పటిష్టగ్రస్తితి పర్చడుతుందని అయన చెప్పారు. ప్రజాశ్రేయస్సు దృష్ట్యాను పత్రికా దర్యాప్తు దృష్ట్యాను ఉదరళలో ఎక్కువ వివరాలు చెప్పటానికి అయన సభ్యులకు హామీ ఇచ్చారు.

రేవులో గూఢచారి ముఠా కార్యకలాపాలు తమ అధికారులు అంత కొందరికి సంబంధం వుందనే అనుమానాన్ని ఢిల్లీలో విలేకరులతో హైకమిషనర్ తిరస్కరిస్తూ చేసిన పత్రికా ప్రకటనను తాను చూశానని, శ్రీ నందా. కాలాణీ అరెస్టుపై తీవ్రమైన సంతకం చేసిన వారిలో ఒకరైన శ్రీ ఎస్. ఎం. కాలాణీ కథనాలు చెప్పారు.

న్యూయార్క్ రేవు కార్మికులకు భారత సమాఖ్య విజ్ఞప్తి

బొంబాయి, డిసెంబర్ 17 పి.టి.ఐ

ఇండియాకు వచ్చే ఆహార కార్యాలు పౌరులకు సమ్మెవల్ల ఆటంకం కలుగనియరాదని అఖిల భారత రేవు కార్మికుల సమాఖ్య నేడు న్యూయార్క్ లోని లాంగ్‌షోర్ కార్మికుల సంఘానికి విజ్ఞప్తి చేసింది.

